క్లుప్తంగా

శబరిలో మునిగి మహిళ మృతి

చింతూరు: మతి స్థిమితం లేని మహిళ స్థానిక శబరినదిలో మునిగి మృతిచెందిన సంఘటన మండలం చట్టిలో చోటు చేసుకుంది. ఆ గ్రామానికి చెందిన లాడె కుమారి (55) మతి స్థిమితం లేకపోవడంతో పాటు క్షయవ్యాధితో బాధపడుతోంది. బుధవారం ఉదయం చింతూరు, వీఆర్ పురం ప్రధాన రహదారిలోని ఎయిర్‌టెల్ టవర్ వద్ద శబరినదిలో ఆమె మృతదేహం లభ్యమైంది. పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. స్నానానికి వెళ్లిన సమయంలో ప్రమాదవశాత్తు నదిలో పడి మృతి చెంది ఉండవచ్చని, కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై సంతోష్‌కుమార్ తెలిపారు.

రైలు ఢీకొని వ్యక్తి..

నిడదవోలు: స్థానిక రైల్వే ఓవర్ బ్రిడ్జి సమీపంలోని రైల్వే ట్రాక్ వద్ద బుధవారం సుమారు 40 ఏళ్ల గుర్తు తెలియని వ్యక్తి రైలు ఢీకొని మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు. రైల్వే ట్రాక్ వెంబడి నడచి వస్తుండగా రాజమహేంద్రవరం నుంచి విజయవాడవైపు వెళ్తున్న రైలు ఢీకొని అతడు మృతి చెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడు 5.5 అడుగుల ఎత్తు, చామన ఛాయలో ఉన్నాడు. నలుపు రంగు జీన్స్ ప్యాంటు, తెలుపు, నలుపు రంగుల చొక్కా ధరించి ఉన్నాడు. తాడేపల్లిగూడెం రైల్వే హెసీసీ డి.వెంకటేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పాముకాటుకు గురై..

రాజానగరం: మండలంలోని తూర్పుగానుగూడేనికి చెందిన సిద్దాబత్తుల ధనలక్ష్మి (60) పాము కాటుకు గురై మృతి చెందింది. ఉపాధి కూలీ పనులు చేస్తూ జీవించే ఆమె మంగళవారం రాత్రి ఇంటి వద్ద బాత్‌రూంలో స్నానం చేసి ఇంట్లోకి వెళ్తున్న సమయంలో పాము కాటు వేసింది. కుటుంబ సభ్యుల సమాచారం మేరకు వచ్చిన 108 వాహనంలో ఆమెను రాజమహేంద్రవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్టు తూర్పు గానుగూడెం క్రైస్తవ సంఘ ప్రతినిధి జి.సుందరం పోలీసులకు సమాచారం ఇచ్చారు. ధనలక్ష్మికి ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

పోక్సో కేసు నమోదు

దేవరపల్లి: నల్లజర్ల పోలీస్ స్టేషన్‌లో ఓ యువకుడిపై బుధవారం పోక్సో కేసు నమోదైంది. తన కుమార్తెపై అత్యాచారం చేసిన కొక్కిరిపాటి కిరణ్ కుమార్‌పై ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రవికుమార్ తెలిపారు.

బాలుడి అక్రమ రవాణాకు చెక్

- కిడ్నాప్‌కు గురైన పశ్చిమబెంగాల్ బాలుడు
- రక్షించి తండ్రికి అప్పగించిన అధికారులు

బాలుడ్ని తండ్రికి అప్పగిస్తున్న డీసీపీయూ బృందం

కాకినాడ క్రైం: పశ్చిమ బెంగాల్‌లో అక్రమ రవాణాకు గురైన 16 ఏళ్ల బాలుడ్ని జిల్లా బాలల పరిరక్షణ విభాగం (డీసీపీయూ) సిబ్బంది, తుని రైల్వే పోలీసులు రక్షించారు. వివరాల్లోకి వెళితే, ఓ గుర్తు తెలియని యువకుడు బాలుడికి మాయమాటలు చెప్పి ఈ నెల 24న పశ్చిమబెంగాల్‌లో రైలు ఎక్కించాడు. రైలు రాష్ట్రం సరిహద్దులు దాటే సరికి బాలుడికి భయం మొదలైంది. 25న ఆంధ్రప్రదేశ్‌లో తుని రైల్వేస్టేషన్‌కి చేరేసరికి రైలులో సాధారణ తనిఖీలు చేస్తున్న జీఆర్‌పీ సిబ్బంది బాలుడి అనుమానాస్పద ప్రవర్తనను గుర్తించి వివరాలు ఆరా తీశారు. ఈ లోగా బాలుడిని తీసుకువచ్చిన యువకుడు పరారయ్యాడు. బాలుడి విషయాన్ని జిల్లా బాలల పరిరక్షణ అధికారి చదలవాడ వెంకట్రావుకు తెలియజేశారు. ఆయన జిల్లా పీడీ చెరుకూరి లక్ష్మి ఆదేశాల మేరకు, బాలుడి చిరునామాను గుర్తించి తండ్రి హారిద్దీన్‌ను పిలిపించి అప్పగించారు.

వెనుక చూపేదీ?

ప్రయాణమేదైనా లక్ష్యం వెనకున్నవారి శ్రేయస్సు కోసమే. ఆ ప్రయాణమే ప్రమాదకరంగా ఉంటే.. ఆ లక్ష్యానికి అర్థం లేదు. ఇదిగో ఈ చిత్రాలే అందుకు నిదర్శనం. ఎన్నో కుటుంబాలు వారి రాకకోసమో.. క్షేమంగా చేరారన్న సమాచారం కోసమో వారిళ్లలో ఎదురు చూస్తుంటారు. అనుకోని ఘటనలో జరగరానిది జరిగితే వారిపై ఆధారపడి ఉన్నవారి జీవితాలు తలకిందులేగా..! ఎవరి జీవితాలను వారు తేలిగ్గా తీసుకుని ఇలా ప్రయాణాలు చేస్తుంటే అధికారులు సదస్సులు, అవగాహనలు పెట్టి ఏం లాభం? మండల పరిధిలో నిత్యం రద్దీగా ఉండే హైవేలో నిత్యం చిన్నో పెద్దో ప్రమాదాలు మామూలే. వాహన చోదకులకు కాదు.. ప్రయాణికులకు 'వెనుక' చూపు ఎంతో అవసరం. – గండేపల్లి



ఆటోలో వెనుక ఇరుక్కుని కూర్చున్న మహిళలు



మరో ఆటోలో ఇలా..



మినీ గూడ్స్ వాహనంపై ప్రమాదకరంగా..

బతుకు పోరులో మృత్యువేట

- ఆటోను లారీ ఢీకొని ఇద్దరి మృతి
- ఘటన స్థలంలో మహిళ.. ఆస్పత్రిలో ఆటో డ్రైవరు..
- మరో ఐదుగురు మహిళలకు గాయాలు

నుజ్జయిన ఆటో

రామిశెట్టిపేటలో రోదిస్తున్న ప్రేమకుమార్ కుటుంబీకులు

సామర్లకోట/కొత్తపల్లి: స్థానిక కాకినాడ రోడ్డులోని ఐదు తూముల వద్ద బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందారు. పోలీసుల కథనం ప్రకారం బుధవారం ఉప్పాడ శివారు కొత్తపేటకు చెందిన ఆరుగురు మత్స్యకార మహిళలు, రామిశెట్టిపేటకు చెందిన ఎరిపల్లి ప్రేమకుమార్ (38) ఆటోలో ఉదయం మట్లపాలెంలో చేపలు కొనుక్కుని అక్కడి నుంచి సామర్లకోటలో విక్రయించేందుకు వస్తున్నారు. వారి ఆటోను తాడేపల్లిగూడెం నుంచి సామర్లకోట మీదుగా కాకినాడ వెళుతున్న లారీ ఐదు తూముల వద్ద ఢీకొంది. ఈ సంఘటనలో గంపల చిట్టెమ్మ (35) అక్కడికక్కడే మృతి చెందగా మిగిలిన వారంతా గాయపడ్డారు. సమాచారం అందుకున్న ఎస్సై అడపా గరగారావు క్షతగాత్రులను ఆటోలో కాకినాడ జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ప్రేమకుమార్ మృతి చెందాడు. కాగా గరికిన సింహాద్రి, రామిశెట్టి నాగమణి, వెరిపల్లి చిట్టెమ్మ, మేకల పోరిమేరీ, దొడ్డి సత్యవతి చికిత్స పొందుతున్నారు. వీరిలో గరికిన సింహాద్రి పరిస్థితి విషమంగా ఉన్నదని పోలీసులు తెలిపారు. సీఐ ఎ.కృష్ణభగవాన్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. చిట్టెమ్మ మృతదేహాన్ని పెద్దాపురం సీహెచ్‌సీకి పోస్టుమార్టమ్ నిమిత్తం తరలించారు.

ఉప్పాడలో విషాదఛాయలు

ఈ ప్రమాదంలో ఇద్దరు ఉప్పాడ వాసులు మృతి చెందడంతో వారి స్వగ్రామాల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆటో డ్రైవర్ ప్రేమకుమార్ తన తల్లిదండ్రులకు ఒక్కడే కుమారుడు. అతడికి భార్య, కవల కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. అతడి మృతితో వారితో పాటు, కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. కాగా చిట్టెమ్మ భర్త ఇటీవలే మృతి చెందాడు. చేపలు విక్రయంతో వచ్చిన సంపాదనతోనే తన ముగ్గురు కుమార్తెలకు వారు వివాహాలు చేశారు. కొంతకాలంగా చేపల వ్యాపారం మానేసిన ఆమె ఇటీవల 15 రోజులుగా వ్యాపారానికి వెళ్తోంది. ఆమె ఈ ప్రమాదంలో మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

ఘటనా స్థలంలో మృతి చెందిన చిట్టెమ్మ

చిట్టెమ్మ (ఫైల్)

ప్రేమ్‌కుమార్ (ఫైల్)

మోటార్ సైకిల్ దొంగ అరెస్టు

నిందితుడిని అదుపులోకి తీసుకున్న ఎస్సై వెంకటేశ్వరరావు

రౌతులపూడి: ఇటీవల రౌతులపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో మోటార్ సైకిళ్లు దొంగిలించిన గోపన సైన్యాధిపతి అనే నిందితుడుని అరెస్టు చేసి అతని వద్ద నుంచి మూడు మోటార్ సైకిళ్లను స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై వెంకటేశ్వరరావు బుధవారం తెలిపారు. ఇటీవల నమోదు చేసిన మూడు మోటార్ సైకిళ్ల దొంగతనం కేసుల దర్యాప్తులో మధ్యాహ్నం నాలుగు గంటల సమయంలో రౌతులపూడి శివారు శివాలయం వద్ద నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

కొత్తపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో క్రికెట్ ఆడుతున్న యువకులు

ఐపీఎల్ ఫీవర్!

- పగలు సాధన.. రాత్రి వీక్షణ..
- పల్లెల్లో సందడి చేస్తున్న యువత
- ఉత్సాహంగా వేసవి సెలవులు

కొత్తపేట: కళ్లు చెదిరే ఫోర్లు.. ఆకాశాన్నంటే సిక్సులు.. మిరుమిట్లు గొలిపే లేజర్ షో.. చీర్ గర్ల్స్ చిందులు.. ప్రపంచ క్రికెట్‌లో మేటి ఆటగాళ్ల ఏకైక వేదిక ఐపీఎల్. ప్రపంచంలో ఏ క్రీడకూ లేని క్రేజ్ క్రికెట్ సొంతం. ఐపీఎల్ 19వ సీజన్ చివరి అంకానికి చేరింది. అభిమాన జట్ల విజయాలు.. అభిమాన క్రికెటర్ల బ్యాటింగ్, బౌలింగ్ ప్రతిభకు ఈలలు, చప్పట్లు, అరుపులు కేకలతో మజాను ఆస్వాదిస్తున్నారు.

వేసవి సెలవుల్లో..

పదో తరగతి, ఇంటర్ పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. మార్చి నెలాఖరులో ఐపీఎల్ ప్రారంభమైంది. అన్నీ కలిసొచ్చాయి. క్రికెట్ కిట్లు తీశారు.. ఉదయం నుంచి సాయంత్రం వరకు మైదానాల్లో టీమ్‌లుగా విడిపోయి క్రికెట్ మ్యాచ్‌లు. రాత్రి ఇళ్లలో ఐపీఎల్ మ్యాచ్‌ల సందడి.

పల్లెల్లో సైతం అదే క్రేజ్

> క్రికెట్‌కు పల్లెల్లో సైతం క్రేజ్‌కు తక్కువేమీ లేదు. చిన్న పిల్లలు సైతం బ్యాట్, బాల్, మూడు నాలుగు కర్రముక్కలు పట్టుకుని మైదానాల బాట పడుతున్నారు. పగటి పూట మైదానంలో సాధన.. రాత్రి పూట టీవీల్లో ఐపీఎల్ వీక్షణగా సాగుతున్నాయి పల్లె యువత వేసవి సెలవులు. క్రీడల ప్రోత్సాహానికి చిన్నారుల కోసం ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తే నాణ్యమైన క్రీడాకారులు వెలుగులోకి వస్తారు.
>
> – ముత్యాల పవన్ కిశోర్, పీడీ, జెడ్పీ ఉన్నత పాఠశాల, ముక్కామల

వేంకటేశ్వర ఆలయంలో చోరీ

రూ.13 లక్షల విలువైన సొత్తు అపహరణ

అర్చకుడు కృష్ణమాచార్యులు నుంచి వివరాలు సేకరిస్తున్న డీసీ రమేష్‌బాబు తదితరులు

సామర్లకోట: మండల పరిధి అచ్చంపేటలోని వేంకటేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం రాత్రా చోరీ జరిగింది. స్వామివారికి నివేదన అనంతరం అర్చకుడు కృష్ణమాచార్యులు ఇంటికి వెళ్లిపోయారు. మళ్లీ తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచేందుకు రాగా తలుపులు తెరచి ఉన్నాయి. దీంతో స్వామివారి ఆభరణాలు పరిశీలించి చోరీ జరిగినట్టు గుర్తించారు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో క్రైమ్, వేలిముద్ర నిపుణులు ఆలయానికి చేరుకుని సమాచారం సేకరించారు. ఆలయ తాళాన్ని నకిలీ తాళంతో తెరిచినట్టు గుర్తించారు. సమాచారం అందుకున్న డిప్యూటీ కమిషనర్ రమేష్‌బాబు, ఈఓ ప్రతాప్‌కుమార్ ఆలయానికి చేరుకుని స్వామి, దేవేరులకు అలంకరించిన బంగారు, వెండి ఆభరణాలు చోరీకి గురైనట్టు గుర్తించారు. మూడు కిలోల వెండి, మూడు కాసులు బంగారు ఆభరణాలు చోరీ జరిగిన్నట్లు అర్చకుడు తెలిపారు. వీటి విలువ సుమారు రూ.13 లక్షలు ఉంటుందని భావిస్తున్నారు. ఆభరణాలకు బీమా చేయించినట్టు తెలిసింది. ఈఓ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఆలయంలోని సీసీ కెమెరాతో ఫుటేజీ స్టోర్ అయ్యే హార్డ్‌డిస్క్ సైతం చోరీకి గురైనట్టు గుర్తించారు. దీంతో ఆలయానికి సంబంధించిన వారే చోరీకి పాల్పడి ఉంటారని అనుమానిస్తున్నారు. గ్రామంలోని సెల్ షాపులో చోరీ జరిగి 24 గంటలు గడువక ముందే ఆలయంలో చోరీ జరగడంతో గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు.

ఆరు ఇసుక లారీల సీజ్

సీతానగరం పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న ఇసుక లారీలు

సీతానగరం: మండలంలోని రఘుదేవపురం ర్యాంపు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఆరు లారీలను మైన్స్ ఏడీ ఫణి భూషణ్‌రెడ్డి, అసిస్టెంట్ జియాలజిస్ట్ విష్ణుష్ మంగళవారం అర్ధరాత్రి సీజ్ చేశారు. రాత్రి సమయంలో ఇసుక రవాణ చేస్తున్న లారీలను అడ్డుకుని వాటి బిల్లులు పరిశీలించారు. వే బిల్లులు లేకుండా తరలిస్తున్న లారీలు, కొన్ని లారీలకు ఉదయం ఇచ్చిన వే బిల్లులు ఉండటంతో లారీలను సీజ్ చేసి సీతానగరం పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

పథకాల అమలుకు నిరంతర పర్యవేక్షణ

- ఆర్‌జేడీ నాగమణి
- డీవైఈఓ, ఎంఈఓలకు ఒకరోజు శిక్షణ

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఆర్‌జేడీ నాగమణి

రాజమహేంద్రవరం రూరల్: పాఠశాలల్లో అమలవుతున్న ప్రభుత్వ పథకాలు, నాణ్యమైన బోధనా పద్ధతులు మెరుగు పరచడానికి నిరంతర పర్యవేక్షణ అవసరమని జోన్–2 ప్రాంతీయ విద్యా సంచాలకురాలు జి.నాగమణి పేర్కొన్నారు. పాఠశాలల పర్యవేక్షణపై జోన్–2 పరిధిలోని డీవైఈవోలు, ఎంఈవోలకు బుధవారం స్థానిక ఫ్యూచర్ కిడ్స్ పాఠశాలలో ఒకరోజు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్సనలైజ్డ్ అడాప్ట్ లెర్నింగ్ (పాల్) ఎలా నిర్వహించాలి.. విద్యార్థుల సామర్థ్యాలను ఎలా బలోపేతం చేయాలన్న అంశాలపై శిక్షణ ఇచ్చారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పటిష్ట అమలుకు నిరంతర పర్యవేక్షణ అవసరమని సూచించారు. రాష్ట్ర పాల్ సమన్వయకర్త కిశోర్ బాబు, సీమాట్ సీనియర్ లెక్చరర్ ఎస్.ప్రసాద్, సమగ్ర శిక్ష సీనియర్ ఫ్యాకల్టీ మాధవీలత ఈ శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీఈఓ కంది వాసుదేవరావు, జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ ఎస్.సుభాషిణి, తూర్పుగోదావరి జిల్లా అకాడమిక్ మోనిటరింగ్ ఆఫీసర్ లక్ష్మణ్ కుమార్, సుమారు 200 మంది ఎంఈవోలు, డీవైఈఓలు, మానిటరింగ్ అధికారులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గడ్డి టెక్కీల దగ్ధం

అరికరేవులలో కాలిపోతున్న గడ్డి టెక్కీలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

అనపర్తి: విద్యుత్ తీగ తెగిపడి ఎండు గడ్డి టెక్కీలు అగ్నికి ఆహుతయ్యాయి. బిక్కవోలు మండలం ఆరికరేవుల గ్రామంలో జరిగిన ఈ ప్రమాదంలో సుమారు 1200 ఎండు గడ్డి టెక్కీలు దగ్ధమైనట్టు బాధిత రైతులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం బుధవారం ఉదయం 11 గంటల సమయంలో విద్యుత్ లైన్‌కు సంబంధించిన తీగ తెగి రోడ్డు పక్కన నిల్వ ఉంచిన గడ్డి టెక్కీలపై పడడంతో మంటలు చెలరేగి దగ్ధమయ్యాయి. వీటిలో కొర్ల శ్రీనివాస్‌కు చెందిన ఐదు వందల టెక్కీలు, మందనక్క సత్యనారాయణకు చెందిన 300, కోరాడ రాఘవ 180, మహిపాల చంద్రరావుకు చెందిన 190 టెక్కీలు అగ్నికి ఆహుతి అయ్యాయి. సమాచారం అందుకున్న రామచంద్రపురం ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేశారు.

అమ్మమ్మను హత్య చేసిన మనవడికి యావజ్జీవ జైలు

తొండంగి: దురలవాట్లకు బానిసైన మనుమడు మద్యం మత్తులో డబ్బుల కోసం అమ్మమ్మను హత్య చేసిన కేసులో మనుమడికి యావజ్జీవ శిక్ష పడిందని సీఐ చెన్నకేశవరావు బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని దానవాయిపేట పంచాయతీ నర్శిపేటకు చెందిన బెనుగు దీనమ్మ (75)ను మనుమడు గోసల జాన్ 2025 జూలై 12న మద్యం మత్తులో డబ్బులు ఇవ్వాలని గొడవపడి హత్య చేశాడు. ఈ ఘటనపై దీనమ్మ కుమార్తె, జాన్ తల్లి గోసల పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పిఠాపురం ఏడో అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో విచారణ అనంతరం నేరం రుజువుకావడంతో జాన్‌కు జడ్జి పి.భాస్కరరావు యావజ్జీవ శిక్ష విధించారన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి
ప్రాంతీయ కార్యాలయం, ప్లాట్ నెం.2, [illegible], రమణయ్యపేట, కాకినాడ - 533 005

ప్రకటన

ఈ దినపత్రికలో తేదీ: 28-4-2026న ప్రచురించబడిన కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం, ఎస్.పైడిపాల గ్రామం, సర్వే నెం. 15/P వద్ద 2.407 హెక్టార్ల విస్తీర్ణంలో గల ఎం/ఎస్. తేజస్విని స్టోన్ క్రషర్ ప్రతిపాదిత మైనింగ్ కార్యకలాపాలకు సంబంధించి, తేదీ : 29-05-2026 ఉదయం 11.00 గంటలకు కాకినాడ జిల్లా, రౌతులపూడి మండలం ఎస్.పైడిపాల గ్రామంలోని మైనింగ్ ప్రాంతం సమీపంలో నిర్వహించవలసిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం వాయిదా వేయడమైనది.

తేది : 27-05-2026
ప్రదేశం : కాకినాడ

సం/- పర్యావరణ ఇంజనీర్
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి,
ప్రాంతీయ కార్యాలయం, కాకినాడ

సాక్షి క్లాసిఫైడ్స్

Services

BUSINESS OFFER

■ స్థిరాస్తులపై అన్ని తరగతుల వారికి మార్టిగేజ్ లోన్స్, స్థిరాస్తి లోన్ ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్ ప్రత్యేకంగా Govt. Emp. రిటైర్డ్ పెన్షనర్స్‌కు పర్సనల్ లోన్స్. నో సిబిల్, No IT. అయోధ్య కోఆపరేటివ్ బ్యాంక్. ఫోన్ : 93969 99669 [V- 15483]

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్). ✆ 81422 92071 [B-113]

■ బంగారం బ్యాంకులలో ముత్తూట్ మనప్పురం ఏ ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న విడిపించి ఈ రోజు మార్కెట్ ధరకు కొనబడును. ✆ : 98491 38626 [SCA26012922]

Wanted

■ హరేకృష్ణ హోంకేర్‌లో వృద్ధులను, పేషెంట్ల ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి భోజనం. జీతం: 18K-20K. Ph: 9640468899, 9640258899. [HA-1918]

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

బ్యాంక్ ఆఫ్ బరోడా Bank of Baroda **బ్యాంక్ ఆఫ్ బరోడా**
ROSARB - రాజమండ్రి
5వ అంతస్తు, 36-7-14, కొండూరి స్క్వేర్, ఇన్నీస్‌పేట, రాజమండ్రి - 533102.

స్థిరాస్తుల విక్రయం కొరకు అమ్మకం నోటీసు అనుబంధం -IV-ఎ (రూల్ 6 (2) & 8 (6) చూడవలెను)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8 (2) & 8(6)లోని నిబంధనలతో చదువుతూ సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత (లు), తనఖాదారు (లు) మరియు హామీదారు (లు) కు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి [illegible] "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మబడును. [illegible]

ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారుల పేర్లు & చిరునామా	తనఖా పెట్టబడిన స్థిరాస్తుల వివరములు	బకాయి మొత్తము	ప్రతి ఆస్తికి రిజర్వు ధర, ధరావత్తు & బిడ్ పెంపుదల	స్వాధీనం యొక్క స్వభావము సర్ఫాసాత్మకం / భౌతికం
1) శ్రీ ఒడ్డీసపు వెంకటేశ్వరరావు (ఋణగ్రహీత) తండ్రి : ఒడ్డీసపు సత్యనారాయణ మూర్తి, డి.నెం. 2-77, రామాలయం వీధి, ఎ. వేమవరం గ్రామం - 533577, అమలాపురం మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా. 2) శ్రీమతి ఒడ్డీసపు వెంకటలక్ష్మి (ఋణగ్రహీత) భర్త : ఒడ్డీసపు వెంకటేశ్వరరావు, డి.నెం. 2-77, రామాలయం వీధి, ఎ. వేమవరం గ్రామం - 533577, అమలాపురం మండలం, డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా.	ఆస్తి నెం. 1: ఆస్తికి యజమాని శ్రీమతి ఒడ్డీసపు వెంకట లక్ష్మి, భర్త: ఒడ్డీసపు వెంకటేశ్వరరావు (1610/2012, తేదీ : 14-03-2012, అమలాపురం ఎస్ఆర్ఓ ఆఫీస్, ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 1610/2012). [illegible] ఆర్.ఎస్. నెంబర్లు 797/1, 797/2 వద్ద 193.60 చ.గు.ల [illegible]	బకాయి మొత్తం : రూ. 35,45,837.50/- [illegible] + ది. 29-06-2020 నుండి వడ్డీ మొ॥	రిజర్వు ధర : రూ. 12,50,000/- ధరావత్తు : రూ. 1,25,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ. 10,000/- ఈ-వేలం తేదీ & సమయం :. ది. 20-06-2026 మ॥ 2 గం. నుండి సా॥ 6 గం. వరకు [illegible] మరిన్ని వివరాలకు క్యూ ఆర్ కోడ్‌ని స్కాన్ చేయండి.	భౌతికంగా ఆస్తి తనిఖీ యొక్క తేదీ & సమయం తేది : 08-06-2026 [illegible]

ఆస్తి నెం. 2: ఆస్తికి యజమాని శ్రీమతి ఒడ్డీసపు వెంకట లక్ష్మి, భర్త : ఒడ్డీసపు వెంకటేశ్వరరావు (1611 / 2012, తేదీ : 14-03-2012, అమలాపురం ఎస్ఆర్ఓ ఆఫీస్, ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 1611/2012). [illegible] ఆర్.ఎస్. నెంబర్లు 797/1, 797/2 వద్ద 193.60 చ.గు.ల [illegible]

ఆస్తి నెం. 3: ఆస్తికి యజమాని శ్రీమతి ఒడ్డీసపు వెంకట లక్ష్మి, భర్త : ఒడ్డీసపు వెంకటేశ్వరరావు (1612 / 2012, తేదీ : 14-03-2012, అమలాపురం ఎస్ఆర్ఓ ఆఫీస్, ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 1612/2012). [illegible] ఆర్.ఎస్. నెంబర్లు 797/1, 797/2 వద్ద 193.60 చ.గు.ల [illegible]

ఆస్తి నెం. 4: ఆస్తికి యజమాని శ్రీమతి ఒడ్డీసపు వెంకట లక్ష్మి, భర్త : ఒడ్డీసపు వెంకటేశ్వరరావు (1613 / 2012, తేదీ : 14-03-2012, అమలాపురం ఎస్ఆర్ఓ ఆఫీస్, ఆస్తికి చెందిన డాక్యుమెంట్ నెం. 1613/2012). [illegible] ఆర్.ఎస్. నెంబర్లు 797/1, 797/2 వద్ద 193.60 చ.గు.ల [illegible]

అమ్మకం యొక్క పూర్తి నియమనిబంధనల కొరకు మా వెబ్‌సైట్ https://www.bankofbaroda.in/e-auction [illegible] https://baanknet.com. [illegible] 7569961199 [illegible]

ప్రదేశం : రాజమండ్రి. తేదీ : 27-05-2026 చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా